www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -250 ఆదివారం 24 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## వయనాడ్‌లో ప్రియాంక భారీ విజయం

**తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి**

**అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్ మెజార్టీ**

**రికార్డె మెజార్టీపై సిఎం రేవంత్ హర్షం**



వయనాడ్, ,నవంబర్ 23 ప్రజావినికిడి:

కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెళ్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. మిగతాది 2లో...

# ఫార్మా కాదు.. ఇండస్ట్రియల్ పార్కు

## వామపక్షాల నేతలతో సిఎం రేవంత్‌రెడ్డి

కొడంగల్ యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

నియోజకవర్గంలో కాలుష్యరహిత పరిశ్రమలే ఏర్పాటు చేస్తాం

నా సొంత నియోజకవర్గ ప్రజలనుఎందుకు ఇబ్బంది పెడతా

లగచర్ల కుట్రదారులనువిడిచిపెట్టం

పరిహారం పెంపును పరిశీలిస్తాం

లచగర్ల ఘటనపై ముఖ్యమంత్రికి వినతిపత్రంఅందజేసిన లెఫ్ట్ నేతలు



హైదరాబాద్,నవంబర్ 23 ప్రజావినికిడి:
కొడంగల్‌లో ఏర్పాటు చేసేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రీయల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో యువత,మహిళలకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని ఆయన స్పష్టం చే శారు. సిఎం రేవంత్ రెడ్డిని సచివాలయంలో వామపక్ష పార్టీల ప్రతినిధుల బృందం శనివారం కలిసింది. లగచర్ల ఘటనకు సంబంధించి ఆ ప్రతినిధుల బృందం సిఎంకు వినతిపత్రం అందజేసింది మిగతాది 2లో...

2లో.

## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు రూ.18.27కోట్ల దీపావళి బోనస్

**ఈ నెల 27న ఖాతాల్లో జమ**

**సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడి**

## మరో 26 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

**తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం** 2లో.

# ఎన్ డి ఏ ఇండియా చెరొకటి

- రెండు రాష్ట్రాల్లోనూ అధికారం యధాతథం
- మహారాష్ట్రలో మహాయుతి కూటమిదే అధికారం
- జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిన హేమంత్ సోరెన్
- జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు

2లో





జార్ఖండ్ (81/ 81)

| పార్టీ | ఆధిక్యం | గెలుపు |
|---|---|---|
| జేఎంఎం+ | 52 | 0 |
| బీజేపీ+ | 28 | 0 |
| ఇతరులు | 1 | 0 |

మహారాష్ట్ర (288/ 288)

| పార్టీ | ఆధిక్యం | గెలుపు |
|---|---|---|
| మహాయుతి | 119 | 26 |
| ఎంవీఏ | 54 | 06 |
| ఎంఎన్ఎస్ | 0 | 0 |
| ఇతరులు | 12 | 0 |

# మోడీ నాయకత్వానికి అండగా మహారాష్ట్ర

## ఎన్నికల ఫలితాలపై కిషన్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్ 23 ప్రజావినికిడి:
ఏ ఎన్నిక జరిగినా బీజేపీదే విజయమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ నాయకత్వానికి అండగా నిలిచినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమి విద్వేషాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎంవీఏ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు కిషన్ రెడ్డి. మహరాష్ట్ర ప్రజలు వారసత్వం చూడలేదన్నారు మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి ఓట్లు, సీట్లు భారీగా పెరిగాయన్నారు కిషన్ రెడ్డి. శరద్ పవార్ శకం ముగిసిందన్నారు. కాంగ్రెస్ కులం,మతం పేరుతో ప్రచారం చేసిందని.. మహారాష్ట్ర, జార్కండ్ లో కలిపి కాంగ్రెస్ కు 30 సీట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు.ంఒ÷ూక్ష ఖీఇంఆ । మహారాష్ట్రలో సీఎం ఈవీఎం కుట్ర అంటూ కాంగ్రెస్ కూటమి నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు కిషన్ రెడ్డి. సంజయ్ రౌత్ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఓడిపోయినప్పుడు ఈవీఎంలపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. కర్ణాటక, జార్ఖండ్, తెలంగాణలో గెలిచినప్పుడు ఈవీఎంలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ మూడు రాష్ట్రాలకే పరిమితమైందన్నారు.

# రైతులు పక్షాన పోరాటానికి జైలు

పట్నం మహేందర్ రెడ్డికి

కెటిఆర్ పరామర్శ

రేవంత్ తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని వ్యాఖ్య



హైదరాబాద్,నవంబర్ 23 ప్రజావినికిడి:
బలహీనవర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జైల్లో గడపాల్సి వస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చర్లపల్లి జైలులో ఉన్న నరేందర్‌రెడ్డితో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ‘30 మంది అమాయక రైతులను జైల్లో పెట్టారు.. వాళ్ల కోసం పోరాటం చేయండి. ఫార్మా విలేజ్‌ను ప్రజలపై రుద్దుతున్నారని.. అక్కడి పేదల పక్షాన పోరాడాలని ములాఖత్ సందర్భంగా పట్నం నరేందర్‌రెడ్డి చెప్పారు. భూములు ఇవ్వం అన్నందుకు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్టు అరాచకాలు చేస్తున్నారు. కొడంగల్‌లో సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి.. కాంగ్రెస్ పాలనలో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన ఇంటికి అడ్డంగా గోడ కట్టి దారి లేకుండా చేస్తే అవమానం భరించలేక క్షోభతో బలవన్మరణానికి పాల్పడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి చక్రవర్తి, నియంత కాదు. సొంత నియోజకవర్గమైతే అదేమైనా మీ సామ్రాజ్యమా ? మిగతాది 2లో...

# హిందీ మహావిద్యాలయ గుర్తింపు రద్దు

**-పాస్ అయిన వారు ఫెయిలైనట్లు, ఫెయిల్ అయినవారు పాసైనట్లు జాబితా**

**గుర్తించిన ఉస్మానియా**

**-విశ్వవిద్యాలయం కమిటీ మహా విద్యాలయ అనుబంధ గుర్తింపును రద్దు చేస్తూ వర్శిటీ సంచలన నిర్ణయం**

హైదరాబాద్,నవంబర్ 23 ప్రజావినికిడి:
నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల విద్యా ధృవీకర ణ పత్రాలను ఫోర్జరీ చేసిన ఓ కళాశాలపై ఉస్మానియా విశ్వవిద్యాలయం కఠిన చర్యలకు దిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను ఫెయిలైనట్లుగా, ఫెయిలైన విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తప్పుడు సమాచారాన్ని అందించిన హిం దీ మహావిద్యాలయ అనుబంధ గుర్తింపును రద్దు చేస్తూ ఒయు సంచలన నిర్ణయం తీ సుకుంది. 2019 -2022వ విద్యాసంవత్సరానికి సంబంధించి యుజి ఆరో సెమిస్ట ర్ పరీక్షల్లో ఫెయిలైన 49 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లుగా, ఉత్తీర్ణులైన ఐదుగురు విద్యార్థులు ఫెయిలైనట్లుగా తారుమారు చేసిన జాబితాను ఒయు పరీక్షల నియంత్రణ కార్యాలయానికి హిందీ మహావిద్యాలయ సమర్పించింది. సదరు విద్యాసంస్థ టిఆర్(ట్యాబులేషన్ రికార్డ్) రికార్డులపై అనుమానం రావటంతో%ా%ఒయు అధికార యంత్రాంగం సమగ్ర విచారణకు ఆదేశించింది. మూడు దఫాలుగా హిందీ మహావిద్యాలయ విద్యాసంస్థను సందర్శించిన కమిటీ విస్తుపోయే అంశాలను గుర్తించింది.స్వయంప్రతిపత్తి కలిగిన హిందీ మాహావిద్యాలయ స్వయంగా పరీక్షల నిర్వహణ, జవాబుపత్రాల మూల్యాంకనం తమ అధ్యాపకులతోనే నిర్వహిస్తోంది.

# ఎన్‌డిఏ ఇండియా చెరొకటి

హైదరాబాద్,నవంబర్ 23 ప్రజావినికిడి:
మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది.

మహారాష్ట్రలోని నాగ్‌పుర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈసారి కూడా జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉపముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు. ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేక్‌పడింది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరఫున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్‌విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఏఃూజ 53 మంది అభ్యర్థులను ప్రకటించింది.

# మరో 26 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

హైదరాబాద్,నవంబర్ 23 ప్రజావినికిడి:
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా.. మరో 26 నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేసింది. ప్రిన్సిపల్ సెక్రెటరీ బీ.వెంకటేశం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. బోధన్, పెద్దపల్లి, డోర్నకల్, సత్తుపల్లి, వైరా, కోదాడ, కొత్తగూడెం, నకిరేకల్, నాగార్జున సాగర్, తాండూరు, మక్తల్, రామగుండం, నారాయణ్ పేట, జుక్కల్, చొప్పదండి, కల్వకుర్తి, నిజామాబాద్ రూరల్, వనపర్తి, చేవేళ్ల, జగిత్యాల, వికారాబాద్, గద్వాల, ధర్మపురి, మెదక్, మేడ్చల్, ఆర్మూరు నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు అయ్యాయి. అక్టోబర్ 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అదే రోజు మొదటి విడతలో మంజూరైన 28 ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు శంకుస్థాపన చేశారు. ఇప్పటికే వీటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5వేల కోట్లు కేటాయించగా.. ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ.26 కోట్లు ఖర్చు చేయనున్నారు.తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేడెట్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో.. ఒక్కో దాంట్లో 2,560 మంది విద్యార్థులు 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదువుకోనున్నారు. వీటిల్లో వేర్వేరు బ్లాక్‌లు ఉంటాయి. ప్రతి స్కూల్లో 30 మంది చొప్పున 120 మంది టీచర్లు పనిచేస్తారు. లైబ్రరీలో 5 వేల పుస్తకాలు, కంప్యూటర్ సెంటర్‌లో 60 కంప్యూటర్లు ఉంటాయి. అన్ని తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు ఉంటాయి. ఈ ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు నిర్మించే ప్రాంతాల్లో 25 ఏళ్ల కిందటి నుంచి అక్కడి ఉష్ణోగ్రతలు, వర్షపాతం, చలి, వేడిగాలుల తీవ్రత తదితర వాతావరణ అంశాల్ని ఆర్కిటెక్ సంస్థ పరిగణనలోకి తీసుకుంది. వాతావరణ అనుకూల భవనాలను డిజైన్ చేసింది. ప్రతి డార్మిటరీ గదిలో 10 బెడ్‌లు, రెండు బాత్‌రూములు ఉండేలా ప్రణాళిక రూపొందించారు.ప్రతి క్యాంపస్‌లో తరగతి గదులు, ల్యాబొరేటరీలు కాకుండా.. కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్పోర్ట్స్, క్రికెట్, ఫుట్‌బాల్ మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులు, ఔట్‌డోర్ జిమ్, థియేటర్, ల్యాండ్‌స్కేప్ కోర్టులు వంటి అధునాతన సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి విడతలో కొడంగల్, హుస్నాబాద్, హుజూర్‌నగర్, ములుగు, ఖమ్మం, కొల్లాపూర్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, అచ్చంపేట, తిరుమలగిరి, మధిర, నల్గొండ, మంథని, పాలేరు, వరంగల్, అందోలు, భూపాలపల్లి, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఈ స్కూల్స్ నిర్మించనున్నారు.

# ఫార్మా కాదు.. ఇండస్ట్రియల్ పార్కు

(మొదటి పేజీ తరువాయి)
ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కుట్ర చేసిన వాళ్లనను వదిలిపెట్టమని, అమాయక రైతులపై పెట్టిన కేసుల విషయాన్ని పరిశీలిస్తామని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అ ని ముఖ్యమంత్రి తెలిపారు. సొంత నియోజకవర్గ ప్రజలను తాను ఎందుకు ఇబ్బంది పెడతానని సిఎం పేర్కొన్నారు. కొడంగల్‌లో కాలుష్యరహిత పరిశ్రమలే ఏర్పాటు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. భూసేకరణ పరిహారం పెంపును కూడా పరిశీలిస్తామని సిఎం రేవంత్ స్పష్టం చేశారు.

సిఎంను కలిసిన అనంతరం వామపక్ష పార్టీల ప్రతినిధులు విలేకరులతో మాట్లాడూతు లగచర్ల ఫార్మా పరిధిలోని నాలుగు గ్రామాల్లోని రైతులపై నిర్బంధకాండను నిలిపి వేయాలన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి చేయాలని, జైల్లో ఉన్న రైతులను బేషరతుగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన పోలీసులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, లగచర్ల ఘటనపై సమగ్ర జుడీషియల్ విచారణ జరపాలని, దోషులను గుర్తించి చర్యలు తీసుకోవాలని, అమాయకులను వదిలివేయాలని తాము ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్టు వారు తెలిపారు. రైతుల అనుమతి లేకుండా బలవంతపు భూసేకరణ చేయరాదని, వ్యవసాయానికి ఉపయోగపడే వ్యవసాయ భూముల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటును విరమించుకోవాలని, గ్రామాల్లో వరి కోత యంత్రాలకు అనుమతులివ్వాలని ఆయన కోరారు. ఫార్మా కంపెనీకి పడావుగా ఉన్న కొడంగల్ దొరల సీలింగ్ భూములు 1,156 ఎకరాలను తీసుకునే విషయం పరిశీలించాలని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల సమ్మతి లేకుండా భూములు తీసుకోవద్దని వారు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఏదో గ్యారంటీ స్వేచ్ఛ, ప్రజాస్వామ్య పునరుద్ధరణ చర్యలు లగచర్లలో చేపట్టాలన్నారు. ప్రజలకు ధైర్యం ఇచ్చే విధంగా స్వేచ్ఛా వాతవరణం కల్పించాలని వారు కోరారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని లగచర్ల తదితర గ్రామాలలో ఫార్మాసిటీ పేర భూసేకరణ ప్రయత్నాలు, ఆ సందర్భంగా జరిగిన ఘటనల నేపథ్యంలో బాధిత ప్రజలను నేరుగా కలిసి వాస్తవాలు తెలుసుకునేందుకు పది వామపక్ష పార్టీల ప్రతినిధి బృందం) నవంబర్ 21వ తేదీన ఆ గ్రామాల్లో పర్యటించిందని, ప్రజలను కలిసి పలు విష యాలు తమ బృందాలు తెలుసుకున్నాయని వాస్తవ విషయాలను సిఎం దృష్టికి తీసుకెళ్లామని వారు తెలిపారు. పోలేపల్లి, హాకీంపేట్, పులిచర్లగుంట తండా, రోటి బండ తండా గ్రామాల్లో ఫార్మా కంపెనీ కోసం ప్రభుత్వం 1,273. 24 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని వామపక్ష నేతలు పేర్కొన్నారు.

నవంబర్ 11వ తేదీన లగచర్ల గ్రామానికి జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు వెళ్లడంతో కొందరు కలెక్టర్ పట్ల దురుసుగా ప్రవర్తించారని ప్రజలు చెప్పినట్లు వామపక్ష పార్టీల ప్రతినిధులు తెలిపారు. అదేరోజు అర్ధరాత్రి పోలీసులు ఆ గ్రామాలపై దాడి చేసి ఇళ్లలో చొరబడి మగవారిని అరెస్టులు చేస్తూ, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించారని, తాకరాని చోట్ల తాకారని ప్రజలు తమతో చెప్పి బాధను వ్యక్తం చేశారని వారు వివరించారు. వారిని అరెస్టు చేసిన వివిధ స్టేషన్లలో పెట్టి చిత్రహింసలకు గురిచేస్తున్నారని, ఇప్పటికీ 26 మందిని అరెస్టు చేశారని వామపక్ష నేతలు పేర్కొన్నారు. సిఎంను కలిసిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు, పోటు రంగారావు (సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్), గాంగోని రవి (ఎంసిపిఐ(యు), సాదినేని వెంకటేశ్వర రావు (సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ), పోటు సూర్యం (సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి), జానకి రాములు (ఆర్‌ఎస్‌పి), సిహెచ్ మురహరి (ఎస్‌యుసిపి(సి), మామిండ్ల రమేష్ రాజా (సిపిఐ ఎంఎల్ లిబరేషన్, ప్రసాదన్న (సిపిఐ ఎంఎల్) తదితరులు ఉన్నారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్

హైదరాబాద్,నవంబర్ 23 ప్రజావినికిడి:సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు సంబంధించి పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ (దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఆయా కార్మికుల ఖాతాల్లో దీపావళి బోనస్ జమవుతుందని సీఎండీ ఒక ప్రకటనలో వెల్లడించారు. దాదాపు 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.93,750 చొప్పున మొత్తంగా రూ.18.27కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న రిటైర్డ్ కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

# వయనాడ్‌లో ప్రియాంక భారీ విజయం

(మొదటి పేజీ తరువాయి)
వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్య మైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది. వయనాడ్ ఉప ఎన్నికల్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో ప్రభంజనం సృష్టించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పేరిట నమోదైన మెజారిటీ రికార్డును ప్రియాంక బద్ధలు కొట్టారు. శనివారం మధ్యాహ్నం వయనాడ్‌లో ప్రియాంక గాంధీ మెజారిటీ 3 లక్షల 77 వేల 517 ఓట్లు దాటింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీకి వయనాడ్‌లో 3,64,422 ఓట్ల మెజారిటీ దక్కింది. ఈ రికార్డును బద్ధలు కొట్టి అన్న మెజారిటీ రికార్డును తిరగరాసిన చెల్లిగా ప్రియాంక గాంధీ నిలిచింది. అన్ని రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సమయానికి వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి 4 లక్షల మెజారిటీ దక్కొచ్చనే అంచనాలున్నాయి. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి ప్రజలు రికార్డు స్థాయిలో విజయాన్ని అందిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం రేవంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో తొలిసారిగా ప్రియాంక గాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు.

# చిన్న కాళేశ్వరం ఎత్తిపోతలకు రూ.571కోట్లు



హైదరాబాద్,నవంబర్ 23 ప్రజావినికిడి:
మంథని శాసనసభ నియోగవర్గం పరిధిలోని 63 గ్రామాలను సస్యశ్యామలం చేయగల చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటిదాకా 75 శాతం పూర్తయ్యాయి. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎత్తపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాల్సిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చింది. శనివారం ఎర్రమంజిల్ కాలనీలోని జలసౌథలో నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఉన్నతాధికారులతో సమీక్ష జరిగింది. చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర్) ఎత్తిపోతల పథకం పనులకు రూ.571.57 కోట్లు పరిపాలనా అనుమతి లభించినట్టు సమీక్ష అనంతరం మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. మొత్తం 45 వేల ఎకరాలకు సాగునీరు, అర టీఎంసీ నీటిని మంచి నీటి సరఫరా కోసం వినియోగించనున్నట్టు ఆయన తెలిపారు.గోదావరి నుంచి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని తరలించి కన్నెపల్లి వద్ద ఒకటో పంప్ హౌజ్ ద్వారా 4.2 టిఎంసీల నీరు దిగువన రెండో పంప్ హౌజ్ కు నీరు సరఫరా అవుతుంది. మొదటి పంపు హౌజ్ సెకనుకు 600 క్యూబిక్ ఫీట్ల నీటిని ఎత్తిపోస్తుంది. అక్కడి నుంచి మందిరం చెరువు, ఎర్ర చెరువుకు నీటి సరఫరా జరుగుంది. మిగిలిన నీరు రెండో పంపు హౌజ్ కు చేరుతుంది. కాటారంలో ఏర్పాటు చేసే రెండో పంపు హౌజ్ ద్వారా గారెపల్లి, పోలారం, తాండ్ర, యెల్లాపూర్, కొత్తపల్లి, రుద్రారం, ధన్వాడ, ఆదివారం పేట, గుమ్మలపల్లి, వీరాపూర్, గూడూర్ చెరువులకు గోదావరి జలాలు చేరతాయి. ఈ పథకంలో భాగంగా ఎర్ర చెరువు సామర్థ్యాన్ని పెంచుతారు. వరదకు తెగిపోయిన రుద్రారం చెరువు గండిని పూడ్చి బలోపేతం చేసే పనులు కూడా పూర్తి కావచ్చాయి. రానున్న రెండేళ్లలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి చెరువుల ద్వారా సాగునీరు అందించాలని నీటి పారుదల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

# హిందీ మహావిద్యాలయ గుర్తింపు రద్దు

(మొదటి పేజీ తరువాయి)
ఇదే అదనుగా అక్రమాలకు పాల్పడ్డట్టు కమిటీ గుర్తించింది. కమిటీ విచారణలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు కామర్స్ సమాధాన పత్రాలను దిద్దినట్లుట్లుగా తేలింది. విద్యార్థుల మార్కుల జాబితాలన్నీ ఫోర్జరీ చేసినట్లుగా కమిటీ గుర్తించింది. పరీక్ష పత్రాలు, మూల్యాంకనం, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ వివరాలు కళాశాల యాజమాన్యం కమిటీకి సమర్పించకపోవటం గమనార్హం. యూనివర్సిటీ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కిన కళాశాల నిర్లక్ష్యంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాల్సిందిగా కమిటీ అభిప్రాయపడింది. మరో దఫా కళాశాలను సందర్శించిన ఒయు విచారణ కమిటీ యుజి 2023 24 బ్యాచ్ టీఆర్ రికార్డుల్లో ప్రిన్సిపల్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సంతకాలు, స్టాంపులు లేనట్లు గుర్తించింది. దీంతో%% యూనివర్సిటీ తుది నిర్ణయం తీసుకునేంత వరకు కళాశాల స్వయం ప్రతిపత్తిని అబయన్స్‌లో పెట్టాలని కమిటీ సిఫార్సు చేసింది.తుది నిర్ణయం కోసం వేసిన మరో కమిటీ సైతం అక్టోబర్ 4న సమగ్ర విచారణ చేపట్టింది. యూనివర్సిటీకి సమర్పించిన 2022 యుజి 6వ సెమిస్టర్ ఫలితాలు తప్పు అని, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సంతకాన్ని ఫోర్జరీ చేశారని తేల్చారు.

# రైతలు పక్షాన పోరాటానికి జైలు

(మొదటి పేజీ తరువాయి)
నాడు శిశుపాలుని పాపాలు లెక్క పెట్టినట్టు.. నేడు రేవంత్ పాపాలను ప్రజలు లెక్క పెడుతున్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరిట దౌర్జన్యాలు చేస్తున్నారు. తమ భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకుంటే ఇవ్వబోమన్న ఒకే ఒక్క మాటకి.. 30 మందికి పైగా రైతులు జైళ్లలో మగ్గుతున్నారు. వారి కుటుంబాలకు మేం ఒక్కటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదు.. మీ వెనక కేసీఆర్ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది. రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేకుండా గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చెప్పిన అబద్దాలకు అక్కడి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. ఇక్కడ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండానే అన్ని హామీలు అమలు చేసినట్లు చేసిన ప్రచారానికి మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. తెలంగాణ ప్రజల రూ. 300 కోట్ల సొమ్ముతో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చి మహారాష్ట్రలో తిమ్మిని బమ్మిని చేద్దామనుకున్న రేవంత్ ఆటలు సాగలేదని అన్నారు. మహారాష్ట్రలో కాం గ్రెస్ ఘోర ఓటమి నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ చురకలు అంటించా రు. తెలంగాణలో ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చి ఆ హామీని నెరవేర్చకుండానే మహారాష్ట్రలో మహిళలకు రూ. 3000 ఇస్తామని నయవంచన చేసే కుట్రను ప్రజలు గుర్తుపట్టారని చెప్పారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇక్కడి ప్రజలను మోసం చేస్తున్న తీరును మహారాష్ట్ర ప్రజలు గుర్తించారన్నారు. తెలంగాణలో ఏదో పొడిచేశామని రేవంత్ రెడ్డి చేసిన అబద్ధపు ప్రచారాలను మరాఠా ప్రజలు నమ్మలేదని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ప్రచారాలు, ప్రసంగాలు, బ్యాగులు, ఛాపర్లు అన్ని కూడా కాంగ్రెస్‌ను ఘోర ఓటమి నుంచి కాపాడలేకపోయాయని విమర్శించారు. మహారాష్ట్రలో అదానీని గజదొంగగా అభివర్ణించి తెలంగాణలో అదే అదానీతో వ్యాపార, వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న విషయాన్ని ప్రజలు గుర్తించారని అన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి పదవికి న్యాయం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రిగా తన ప్రాథమిక కర్తవ్యంపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే పని మీద దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి కెటిఆర్ సలహా ఇచ్చారు.

# ఘనంగా లాస్య ఇన్ఫోటెక్ వార్షికోత్సవ వేడుకలు..

## 9వ వార్షికోత్సవాన్ని జరుపు కున్న లాస్య ఇన్ఫోటెక్... 30 వేల మంది విద్యార్థులకు సాధికారత చేకూర్చిన ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్..

ప్రజావినికిడి,(కొంపల్లి):నవంబర్ 23, కొంపల్లిలో ఉన్న లాస్య ఇన్ఫోటెక్ తన 9వ వార్షికోత్సవాన్ని సగర్వంగా నిర్వహించు కుంది.ఈ సందర్భంగా లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్,ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ సంస్థ గురించి మాట్లాడుతూ,లాస్య ఇన్ఫోటెక్ 2016 లో ప్రారంభమైనప్పటి నుండి సంస్థ ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లను అధిగమించింది అన్నారు.వివరాలలోకి వెలితే ప్రపంచవ్యాప్తంగా 29 సంవత్సరాలకు పైగా విభిన్న కార్పొరేట్ అనుభవాన్ని తెచ్చిన ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ లాస్య ఇన్ఫోటెక్ ను స్థాపించడం జరిగింది. ఈ సంస్థ స్థిరంగా దృష్టి సారించి ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడం మరియు విద్యార్థులకు విస్తారమైన ఉద్యోగ అవకాశాలను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం లో అలాగే అనేక ఇతర పరిశ్రమలలోకల్పించడం జరిగిందని ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు.గత తొమ్మిదేళ్లుగా,లాస్య ఇన్ఫోటెక్ 30,000 మందికి పైగా అభ్యర్థులకు అనేక నైపుణ్యలలో శిక్షణనిచ్చి మార్గనిర్దేశం చేసి,భారతదేశం విదేశాలలో వారి కెరీర్‌లను తొడ్పాటు అందించింది.లాస్య ఇన్ఫోటెక్ యొక్క దృఢమైన శిక్షణా కార్యక్రమాలు సమగ్ర కెరీర్ డెవలప్‌మెంట్ చొరవలు నైపుణ్యాభివృద్ధి



ఉపాధి సౌకర్యాలలో విశ్వసనీయ సంస్థగా పేరు గడించింది. శిక్షణ ప్లేస్‌మెంట్ కార్యకలాపాలతో పాటు,లాస్య ఇన్ఫోటెక్ అనుకూలీకరించిన వ్యాపార అలాగే ఐటీ కన్సల్టింగ్ సేవలను కూడా అందించింది. తెలంగాణ అంతటా అనేక చిన్న మధ్య తరహా సంస్థలకు వారి వ్యాపార లక్ష్యాలను సాధించడంలో మరియు స్థిరమైన వృద్ధిని పెంపొందించడంలో సహాయం చేసింది. ఇంకా,లాస్య ఇన్ఫోటెక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత పట్ల బలమైన నిబద్ధతను ప్రదర్శించింది. మేడ్చల్‌లోని కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ స్థాపనలో కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే ఆ ప్రాంతంలో మెట్రో రైలు కనెక్టివిటీని మెరుగుపరచడం, తద్వారా ఉత్తర హైదరాబాద్ ప్రాంత అభివృద్ధికిగణనీయంగా దోహదపడింది. మేనేజింగ్ డైరెక్టర్ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ఇంకా వివరిస్తూ కొంపల్లిలో ఉన్న లాస్య ఇన్ఫోటెక్ తన 9వ వార్షికోత్సవాన్ని సగర్వంగా నిర్వహించు కుంటుంది.లాస్య ఇన్ఫోటెక్ 2016 లో ప్రారంభమైనప్పటి నుండి సంస్థ ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లను అధిగమించింది అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 29 సంవత్సరాలకు పైగా విభిన్న కార్పొరేట్ అనుభవాన్ని తెచ్చిన ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ లాస్య ఇన్ఫోటెక్ ను స్థాపించడం జరిగింది. ఈ సంస్థ స్థిరంగా దృష్టి సారించి ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడం అలాగే విద్యార్థులకు విస్తారమైన ఉద్యోగ అవకాశాలను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం లో అలాగే అనేక ఇతర పరిశ్రమలలోకల్పించడం జరిగిందని ఓరుగంటి అన్నారు. గత తొమ్మిదేళ్లుగా తిరుగులేని సహకారం అ ం ది ం చి న విద్యార్థులు,తల్లిదండ్రులు,శిక్షకులు,సిబ్బంది వ్యాపార భాగస్వాములందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్,ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ సంస్థ గురించి మాట్లాడుతూ "మా ప్రయాణం విశేషమైనది,అలాగే ఇది మా విద్యార్థుల అంకితభావం అలాగే మా భాగస్వాముల సహకారం వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు.లాస్య ఇన్ఫోటెక్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రతిభను పెంపొందించడం, ఆవిష్కరణలను నడిపించడం అలాగే సమాజానికి సానుకూలంగా సహకరించడం,దాని వాటాదారులందరికీ ఉజ్వలమైన భవిష్యత్తును అందించడంలో దాని నిబద్ధతతో ఉందని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన విజయోత్సవ సన్నాహక సమావేశం..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రారంభించి మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తవుతున్న సందర్భంగా ప్రజపాలన విజయోత్సవాల సన్నాహక సమావేశం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికింటేసుకు వెళ్తూ ప్రజలకు చేరువ చేయాలని సూచించారు.అదే విధంగా ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మీ, ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్,సీనియర్ నాయకులు అవిజే జేమ్స్,దమ్మని శ్రవణ్ కుమార్,గూడ ఐలయ్య గౌడ్,లక్ష్మా రెడ్డి,బొడ్డు వేంకటేశ్వర రావు,పాల కృష్ణ,రషీద్ బేగ్,ఫలహ్ ఉర్ రహ్మాన్,మైసిగారి శ్రీనివాస్ అలాగే డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి-ఎస్టీ సెల్ నాయకులు,మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అల్లర్లు సృష్టించాలనే కొందరి దుశ్చర్య..

## కాంగ్రెస్ గిరిజన ఆదివాసి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘు..

### షాద్ నగర్ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ధ్వజం..

### ఆలయాల్లో యుద్ధ ప్రాతిపదికన సీసీ కెమెరాలు పెట్టించాలని విజ్ఞప్తి..

ప్రజావినికిడి,(షాద్ నగర్): రాష్ట్రంలో ఒక పథకం ప్రకారం అల్లర్లు సృష్టించి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ గిరిజన ఆదివాసి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘు ఆగ్రహం వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ వివేకానంద కాలనీలో గుర్తు తెలియని దుండగులు శివలింగం అపహరణ, ఇతర ధ్వంసం సంఘటనకు సంబంధించి శనివారం ఏర్పాటు చేసిన స్థానిక మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు మాట్లాడారు. ఆలయంలో శివలింగం చోరీ క్షమించరాన్ని నేరమని అన్నారు. కొందరు కుట్రపూరితంగా స్వార్థ ప్రయోజనాల కోసం మతకల్లోలాలు తద్వారా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని రాష్ట్రంలో శాంతి భద్రతల విఘాతం కోసం కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వివేకానంద కాలనీలో జరిగిన ఘటనను కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఇలాంటి అల్లర్లను




విద్వేషాలను క్షమించదని హెచ్చరించారు. శాంతిభద్రతల విఘాతాన్ని సృష్టిస్తూ ప్రజాపాలనపై కుట్ర చేసే విధంగా తరచూ ఈ సంఘటనలు కొన్ని ప్రాంతాల్లో జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. దైవానికి భయపడకుండా తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు చేసే ఈ దుశ్చర్యలు ఎవరు హర్షించరని అన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల జరుగుతున్న ఈ దారుణకాండలు చూస్తుంటే కొందరు కుట్ర ప్రకారం ఈ ద్వంశాలకు విద్వేషాలకు కారణం అవుతున్నట్టు కనిపిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆలయాల్లో సీసీ కెమెరాలు వెంటనే అమర్చే విధంగా సామాజికంగా దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. లక్షలాది రూపాయలు దేవస్థానాలు నిర్మాణానికి ఖర్చు పెడుతున్న దాతలు ఒక అడుగు ముందుకు వేసి సీసీ కెమెరాలు పెట్టించాలని దాతలకు విజ్ఞప్తి చేశారు. దేవాలయాలు అందరివని ప్రజలకు అందరికీ ఈ బాధ్యత ఉందని ప్రతి ఒక్కరూ సైనికుడిలా ఆలయాలను రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దుండగులు ఇతర స్వార్థ ప్రయోజనాలు పాల్పడుతున్న వారి ఆటలను ప్రభుత్వం కట్టిస్తుందని హెచ్చరించారు. కల్లోలాలు సృష్టించాలని ప్రయత్నిస్తే అది వారికే మంచిది కాదని త్వరలోనే దుండగులను పట్టుకొని ప్రభుత్వం శిక్షిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి,పురుషోత్తం రెడ్డి,బాలరాజు గౌడ్, మహమ్మద్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది చెక్కుకులను అందజేసిన ఈటెల రాజేందర్ నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యదవ్..



ప్రజావినికిడి,(నాగోల్): శనివారం రోజు శామీర్ పేట్ లోని ఈటెల రాజేందర్ కార్యాలయం లో సీఎం సహాయనిది (సి ఎమ్ఆర్ఎఫ్)ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఈటెల రాజేందర్ నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ వీరితో పాటు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే

## సర్వేంద్రియానం నయనం ప్రధానం..




ప్రజావినికిడి,(గడ్డి అన్నారం): శ్రీ చైతన్య స్కూల్ గడ్డి అన్నారం బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా హెల్తీ ఇండియా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులందరికీ వాసన్ ఐ కేర్ వారిచే ఉచిత కంటి పరీక్షలు పుష్టికరమైనది అవగాహన న్యూషన్ నుండిఅందించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ ఎలక్యూషన్‌పోటీలను కూడా నిర్వహించామని ప్రిన్సిపల్ సువర్ణ రేఖ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం సతీష్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండి అలవర్చుకోవాలని సూచిస్తూ వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినివిద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ జితేందర్ పాఠశాల డీన్ రామ్ శర్మ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బిజెపి నగర కార్యాలయంలో

## విజయోత్సవ సంబురాలు..



ప్రజావినికిడి,(అంబర్ పేట్): హైదారాబాద్ బిజెపి నగర కార్యాలయంలో బిజెపి శ్రేణులు మహారాష్ట్రలో బిజెపి విజయ కేతనం ఎగురవేయడంపై ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని ఘనంగా సంబురాలను జరుపుకున్నారు.దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతంరావు అన్నారు. మహారాష్ట్రలో ప్రజలు ఇచ్చిన విజయం దీనికి నిదర్శనమన్నారు. మహారాష్ట్రలో బిజెపి విజయాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్,మిగతా ప్రతిపక్షాలు విష ప్రచారం చేసినప్పటికీ అనేక కుట్రలకు పాల్పడినప్పటికీ ప్రజలు లెక్కచేయకుండా బీజేపీకి భారీ విజయాన్ని కట్టబెట్టారని సంతోషం వ్యక్తం చేశారు.ప్రజల సంక్షేమం,అభివృద్ధి, దేశ,ధర్మ రక్షణకు బిజెపి పెద్దపీట వేయదుండడంతో ప్రజలు ఆశీర్వదించారని చెప్పారు.ప్రజల మధ్య విద్వేషాలు,రెచ్చగొట్టి పబ్బం గడుపుకునేందుకు కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలకు ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని, రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి విజయాలను నమోదు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ఫలితం బిజెపి కార్యకర్తలకు ఉత్సాహం నింపిందని, ఈ విజయం స్ఫూర్తితో రాష్ట్రంలో మరిన్ని విజయాల కోసం పనిచేస్తారని అన్నారు.

# మానవత్వం చాటుకున్న సతీష్ కు సన్మానం..



ప్రజావినికిడి,(అంబర్ పేట్): మూడు రోజుల క్రితం లాలాపేట ప్రాంతంలో ఉదయం రోడ్డుపై దొరికిన 2 లక్షల రూపాయలను లాలాగూడ పోలీస్ స్టేషన్లో అప్ప చెప్పిన యువకుడు సతీష్ యాదవ్ ను అంబర్పేట్ లోని ఆనంద జ్యోతి స్కూల్ అల్యూమిని ఆధ్వర్యంలో సతీష్ యాదవ్ చేసిన గొప్ప పనిని తెలుసుకొని శాలువాతో కమిటీ సభ్యులు సత్కరించి అభినందించి సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఆనంద్ జ్యోతి స్కూల్స్ ఫౌండర్ కనిగిరి ప్రసాద్,పూర్వ అలుమిని విద్యార్థులైన న్యాయవాదులు విజయ్,శ్రీకాంత్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ప్రేమ్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంబర్ పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి సమస్యలని పరిశీలించారు.ప్రేమ్ నగర్ లో నూతనంగా వేయనున్న సిసి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాఫర్, వంజరి ప్రకాష్, జమీల్,రహీమ్, శ్రీనివాస్,శ్రీకాంత్, రజాక్,సంతోష్ చారి, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, రమేష్, లైన్మెన్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్ పేట్ లో వి.ఎస్.పి గ్లోబల్ సర్వీస్ ఆధ్వర్యంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ అసోసియేట్ కార్యాలయం ప్రారంభోత్సవం..





ప్రజావినికిడి,(పెద్ద అంబర్ పేట్):
పెద్ద అంబర్పేట్ నుంచి కోహెడ వెళ్లే దారిలో రైస్ మిల్ దగ్గర పద్మా నివాస్ లో వి.ఎస్.పి గ్లోబల్ సర్వీస్ ఆధ్వర్యంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ అసోసియేట్ కార్యాలయం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పల్స నాగరాజు గౌడ్, సీనియర్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ ఏజెన్సీ భరిణి యారాడ,అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ ఏజెన్సీ జితేంద్ర ఫణి కుమార్, బ్రాంచ్ మేనేజర్ శ్యామ్ రావు,క్లస్టర్ ట్రైనింగ్ మేనేజర్ జివిఎస్ శర్మ, చీఫ్ బిజినెస్ అసోసియేట్ మల్యాల శ్రీధర్ బిఎ మేనేజర్ టి వెంకటేశ్వర్లు, తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ అసోసియేట్స్ నిర్వాహకులు మాట్లాడుతూ, కందికంటి విజయకుమార్ ఆధ్వర్యంలో టాటా ఏఐ లైఫ్ ఇన్సూరెన్స్ పెద్ద అంబర్పేట్ ప్రాంతంలో నూతన కార్యాలయం ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని,గత సంవత్సరం నుంచి దాదాపుగా పదివేల మంది అడ్వైజర్లను రిక్రూట్మెంట్ చేయడం జరిగిందని,టాటా లైఫ్ ఇన్సూరెన్స్ తెలంగాణ ప్రాంతంలో 300 కోట్ల బిజినెస్ జైత్రయాత్రలో ఉన్నామని,దీని ఇంకా ముందు ముందు మరిన్ని బిజినెస్ అసోసియేట్ కార్యాలయం ప్రారంభిస్తామని కందికంటి విజయ్ కుమార్ ని వారు అభినందించారు. అనంతరం వీఎస్పీ గ్లోబల్ సర్వీస్ నిర్వాహకులు కందికంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ,వి ఎస్ పి గ్లోబల్ సర్వీస్ ముఖ్య ఉద్దేశం టాటా ఏఐ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయం పెద్ద అంబర్పేట్ ప్రాంతంలో ప్రారంభించినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ప్రస్తుత కాలంలో నిరుద్యోగులు పనులు లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారు.వారికి టాటా ఏఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఒక అవకాశం కల్పించింది వారు చేసే పని కాకుండా అధిక ఆదాయం కొరకు టాటా ఇన్సూరెన్స్ ఎంతో తోడ్పడుతుందని తెలంగాణలో నెంబర్ వన్ గా ఇన్సూరెన్స్ రంగంలో టాటా ఉందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏదైనా వారికి అడ్వైజర్ గా చేరాలని, లేదా ఏదైనా ఇతర సలాలు, సూచనలు కావాలంటే మమ్ముల్ని సంప్రదించవచ్చు అని 96036 61144 ఈ నెంబరు ఫోన్ చేయవచ్చని ఆయన తెలిపారు.

# కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేద్దాం..

## - రాత్రి సమయంలో భరించలేని బ్లాస్టింగ్ చప్పుళ్ల మొతకు నిద్ర కరువు..

## - ఆర్.ఎం.సీ ప్లాంట్ పై చర్యలు చేపట్టాలి..






ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్ 23:

రాజేంద్రనగర్ అసెంబ్లీ అంతర్ భాగంగా ఉన్న గండిపేట మండలం లోని మణికొండ, నార్సింగి మునిసిపల్ కౌన్సిల్ పరిధి మై హెూమ్ అవతార్, హాల్మార్క్ విసినియా అపార్ట్మెంట్ లలో నివసించే 15 వేల మంది నివాసితులు గత మూడు సంవత్సరాలుగా ఆర్.ఎం.సీ ప్లాంట్ కారణంగా విపరీతమైన దుమ్ము, శబ్ద కాలుష్యం సమస్యలతొ అష్ట కష్టాలు పడుతూ పొల్యూషన్ బోర్డు (పీ.సీ.బీ) అధికారులకు అనేక సార్లు వ్రాత పూర్వక ఫిర్యాదులు ఇట్చినను, ప్లాంట్‌కు సంబంధించిన లారీలు రద్దీగా తిరగడం వల్ల మైహెూమ్ జంక్షన్ నుంచి హనుమాన్ ఆలయం వరకు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని రహదారి పూర్తిగా ధ్వంసమైందని మున్సిపల్ అధికారులకు,రాత్రి సమయంలో భరించలేని బ్లాస్టింగ్ చప్పుళ్ల మొతకు నిద్రకు కరువు అవుతున్న నేపథ్యంలో మరియు ప్రమాదకర ప్రాంతంగా మారిందనీ పోలీసు అధికారులకు పిర్యాదులు ఇవ్వడమే కానీ సమస్యకు పరిష్కారం దొరకలేనందు వలన తదుపరి చర్యగా శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది,అందుకు గాను సంఘీభావంగా యువ నాయకుడు కార్తీక్ రెడ్డి, కోదండరామిరెడ్డి, తొకల శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి ఎన్నిక కాబడ్డ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఆర్.ఎం.సీ ప్లాంట్ ను తరలించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అశేష జనవాహినిగా స్థానిక నివాసులు కుటుంబ సభ్యులతో సహా భవిష్యత్తు తరాల కోసం,కాలుష్య రహిత సమాజం కోసం నిరసన కార్య క్రమంలో పాల్గొన్న స్థానికులు గౌతం,శ్రీకాంత్,జైపాల్ రెడ్డి,గోపాల్ రావు, సుబ్బారెడ్డి,అశోక్, ప్రభాకర్ రెడ్డి,కవిత, రాధిక,మైత్రి, దీపికలతో పాటూ సంఘీభావం తెలుపుతూ కౌన్సిలర్లు పద్మారావు,నవీన్, ధనరాజ్,రూపరెడ్డి, ముత్త%శీ%గి లష్మయ, అందె లక్ష్మణ్ రావు, గుట్టమీధి నరేందర్, సంగం శ్రీకాంత్, ఎర్పుల శ్రీకాంత్, ఉపేంద్రనాథ్ రెడ్డి, యాళల కిరణ్,కీర్తి లతా,రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి,షేక్ ఆరీఫ్,బబ్లూ, మాల్యాద్రి నాయుడు, బొడ్డు శ్రీధర్,భాను, భాస్కర్,శ్రీనివాస్ చారి,రవి సాగర్, సుమ,రేఖ,బిందు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత ప్రభువులు పిల్లి ఐలయ్య యాదవ్ చంద్రకళ దంపతుల ఆధ్వర్యంలో

# అయ్యప్ప స్వాములకు అన్నదానం..





ప్రజావినికిడి,(హయత్ నగర్): హయత్ నగర్ అయ్యప్ప స్వామిదేవాలయంలో వారి నేతృత్వంలో ప్రతిరోజు నిర్వహించే నిత్య అన్నదాన సమర్పణలో భాగంగా శనివారం నాడు అన్నదాత ప్రభువులు పిల్లి ఐలయ్య యాదవ్ చంద్రకళ దంపతులు,కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు.దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ,అయ్యప్ప భక్తులకు ఈ అన్నదాన సమర్పణ చేయడానికి మాకు చాలా సంతోషంగా ఉందని,అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా అందరిపై ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు, అయ్యప్ప స్వామి మాల దారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది

## :ఎమెల్సీ శంభీపూర్ రాజు...



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
దుండిగల్ గండిమైసమ్మ మున్సిపాలిటీ పరిధిలోని డి పోచంపల్లిలోని సురక్ష గ్రీన్ మెడోస్ కల్చరల్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు శంభీపూర్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమెల్సీ శంభీపూర్ రాజు ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సంధర్భంగా ఎమెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ, అసోసియేషన్ సభ్యులంతా ఐకమత్యంగా ఉంటూ అసోసియేషన్ అభివృద్ధికి కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సురక్ష గ్రీన్ మెడోస్ కల్చరల్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు వేణు గౌడ్,జనరల్ సెక్రెటరీ శ్రీరాములు, ఉప అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ హేమంత్ రెడ్డి,సుధాకర్ గౌడ్, సాంబశివ రావు, అమర్నాథ్,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌పై నాంపల్లిలో కోర్టులో పిటిషన్

హైదరాబాద్,నవంబర్ 23 ప్రజావినికిడి:
బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్‌పై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. అమృత్ టెంబర్లపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని వ్యాపారవేత్త సూదిని సృజన్‌రెడ్డి నాంపల్లిలోని కోర్టులో పిటిషన్ వేశారు. నిరాధారమైన ఆరోపణలు చేయడం వల్లే తాను కోర్టుకు ఎక్కినట్లు సృజన్ రెడ్డి తెలిపారు. అమృత్ టెండర్ల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా ఎమ్మెల్యే కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ సృజన్ రెడ్డి పిటిషన్ వేశారు. 2011లో శోధ కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభమయిందని, ఆ కంపెనీకి ఎండిగా కందాల దీప్తిరెడ్డి వ్యవరిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ సంస్థలో తనకు ఎటువంటి షేర్లు లేవని చెప్పారు. కనీసం తాను కంపెనీ డైరెక్టర్ కూడా కాదని స్పష్టం చేశారు. అయితే శోధ కన్‌స్ట్రక్షన్స్‌తో తనను లింక్ చేస్తూ కేటీఆర్ అందర్నీ తప్పుదారి పట్టిస్తున్నారంటూ సృజన్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు.అమృత్-2లో ప్యాకేజీ-1 కాంట్రాక్ట్‌ను ఏఎమ్ఆర్ -శోధ -ఐహెచ్‌పీ జాయింట్ వెంచర్ కింద దక్కించుకున్నారని ఆయన తెలిపారు. జాయింట్ వెంచర్‌లో కేటీఆర్ చెబుతున్నట్లు శోధకు 80 శాతం కాకుండా 29 శాతం మాత్రమే వాటా ఉందని సృజన్ రెడ్డి వెల్లడించారు.

# బోరుబావిని మంజూరు చేయిస్తా..

## కార్పొరేటర్..



ప్రజావినికిడి,(నాగోల్):
శనివారం రోజు నాగోల్ డివిజన్ సహాభావన టౌన్ షిప్ బి బ్లాక్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం అయిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అసోసియేషన్ లో ప్రధాన సమస్య బోర్ సమస్య ఉన్నది అని వారు కార్పొరేటర్ ని కోరారడంతో,వెంటనే ఈటెల రాజేందర్ తో మాట్లాడి బి బ్లాక్ కి బోర్ వెల్ కి నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. అనంతరం వారికి వినతి పత్రం అందజేశారు.వీరితో పాటు బి బ్లాక్ ప్రెసిడెంట్ నరేష్,జాయింట్ సెక్రటరీ అర్చన,ఈ సి మెంబర్ కాజా మియ, ఓనర్స్ శ్రీనివాస్ రెడ్డి అశోక్,భాస్కర్, మునిందర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# జోనల్ కమిషనర్ కు వినతి పత్రం ఇస్తున్న

## బహుజన సమాజ్ పార్టీ ఎల్బీనగర్ అధ్యక్షుడు వేముగంటి సంపత్..




ప్ర జా వి ని కి డి , ( ఎ ల్బీ న గ ర్ ):
ఎల్బీనగర్ నియోజకవర్గం లో ప్రతి సర్కిల్లో ప్రజలు సీజనల్ వ్యాధులతో పాటు దోమ కాటుతో వచ్చే విష జ్వరాలు డెంగ్యూ చికెన్ గున్యామలేరియా జ్వరాల బారిన పడుతున్నారు. అన్ని సర్కిల్ ఏఎమ్ ఎచ్ ఓ అధికారులకుదోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అలాగే ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య విషయాలపై అవగాహన తీసుకొస్తూజ్వరాలు ఉన్నవారికి బ్లడ్ టెస్ట్ చేయించి సరైన సమయంలో చికిత్స తో పాటు మందులు అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సంబంధిత అధికారులను అందరిని అప్ర మత్తం చేసి తవు చర్యలు చేపట్టాలి.ఎలాంటి నష్టాలు జరగకముందే వెంటనేస్పందించి నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా బహుజన సమాజ్ పార్టీ తరపున మేము తెలియపరుస్తున్నాముఅని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బండారి రవి బివిఎఫ్ కన్వీనర్ రంగారెడ్డి జిల్లా దాసరి వినయ్ పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో బిజెపి కూటమి గెలుపొందిన సందర్భంగా బిజెపి శ్రేణుల సంబరాలు..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
మహారాష్ట్రలో బిజెపి అఖండ విజయంతో గెలుపొందిన సందర్భంగా నిజాంపేటలోని హనుమాన్ టెంపుల్ వద్ద బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకొని స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, బాచుపల్లి అధ్యక్షుడు ప్రసాద్ రాజు,జిల్లా మరియు సీనియర్ నాయకులైన ఏనుగుల నర్సింహారెడ్డి, శిల్పారెడ్డి,కాసాని నరసింహ,సుమన్ రావు,పద్మ ప్రసాద్, చక్రధర్,శ్రీనివాస్ గుప్తా,సురేష్,అశోక్, నరసింహారెడ్డి, భూపాల్, సత్యనారాయణ, బాబు చౌదరి, సిద్ధు,చరణ్,తదితర ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ప్రపంచం కమ్యూనిస్టుల వైపు చూస్తున్నది..

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి.తమ్మినేని వీరభద్రం..







ప్రజావినికిడి,(హైదరాబాద్):
ప్రపంచం కమ్యూనిస్టుల వైపు చూస్తున్నది.ప్రపంచానికి కమ్యూనిస్టులే దిక్సూచి అని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి అమ్మినేని వీరభద్రం అన్నారు. కమ్యూనిస్టులకు భవిష్యత్తు ఉన్నదా అని కొందరు ప్రశ్నిస్తారు.కానీ కమ్యూనిస్టులు లేకుండా ప్రపంచానికి భవిష్యత్తు ఉన్నదా అనే పరిస్థితి వచ్చిందని తమ్మినేని వీరభద్రం తెలిపారు. సిపిఐఎం గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా నాలుగవ మహాసభలు కామ్రేడ్ సయ్యద్ ఇబ్రహీంనగర్ పాలకీ గార్డెన్ ఫంక్షన్ హాల్ హుస్సేని హాలం నవంబర్ 23/ 2024న జరిగినది.ఈ మహాసభలకు తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఈ సందర్భంగా నేడు ప్రపంచ దేశాలలో తమ ఆయుధ వ్యాపారి కరణ లక్ష్యంతో యుద్ధాలు సృష్టిస్తున్న అమెరికా ఒకవైపు అయితే చిన్న చిన్న మధ్యతరహా దేశాలన్నీ చైనా వైపు మగ్గుచూపుతున్నాయని అన్నారు. ఒకనాడు అమెరికా చుట్టూ తిరిగిన వారే ఈరోజు చైనా వైపు చేరుతున్నారని తెలిపారు.గాజా కు మద్దతిస్తూ ఆయుధ సామాగ్రి సరఫరా చేస్తూ ఫలస్తీనా వంటి ఒక పేద దేశంపై యుద్ధం చేయడం చిన్నపిల్లలు పాఠశాలలో ఆరోగ్య కేంద్రాలు సైతం తమ బాంబుల ధాటికి ధ్వంసం అయిపోతున్న అరాచకత్వాన్ని చూస్తున్నాం.దీన్ని ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. ప్రజలు ఖండిస్తున్నారు. బంగ్లాదేశ్ లో అక్కడి విద్యార్థుల నాయకత్వంలో జరిగిన ఉద్యమం దేశ అధ్యక్షున్ని పారిపోయే పరిస్థితికి తీసుకువచ్చింది.అది రెండు సంవత్సరాల నుంచి శ్రీలంకలో జరుగుతున్న రాజకీయ సంక్షోభం తీవ్రస్థాయికి పోయి అక్కడి అధ్యక్షుడు కనిపించకుండా పోయాడు అక్కడి ప్రజలు వామపక్ష నాయకుడిని దాదాపు ఏకగ్రీవంగా అధికారానికి తెచ్చిన పరిస్థితి మనం చూస్తున్నాం.ఈ పరిస్థితుల్లో భవిష్యత్తు ప్రపంచానికి కమ్యూనిజమే దిక్సూచి అనే మనం అర్థం చేసుకోవచ్చని అన్నారు.ఇలా ప్రపంచమంతా ఒకవైపు పోతుంటే మనదేశంలో బిజెపి.ఎన్ డి ఏ ప్రభుత్వాలు దేశాన్ని అనాగరిక సంస్కృతిలో నెట్టేస్యడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఒకవైపు హిందుత్వ శక్తులతో వెనుకబడ్డ తరగతులపై బహిరంగదాడులు చేపిస్తారు.ప్రజల్లో గొడవలు రేపుతారు. మరోవైపు నిరుద్యోగ సమస్యల్లో నెట్టేస్తూ ప్రజలకు కనీస వసుధలకు దూరం చేస్తున్నారు. రాజ్యాంగంలో నుంచి మెజారిటీ ప్రజలకు అనువైన చట్టాలను మారుస్తూ హిందుత్వ రాజ్యాంగాన్ని ముందుకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు సనాతన ధర్మం అంటున్నారు. సనాతన ధర్మం అంటే ఒక సంస్కృతిని పెంచుకోవడానికి పూజలు చేయడానికి, యాత్రలు నిర్వహించడానికి అయితే ఇది ప్రజాస్వామ్య దేశం. ఎవరి ఇష్టం వారిది. తప్పులేదు.కానీ నేడు బిజెపి చెప్తున్నటువంటి సనాతన ధర్మం కులవివక్షను పెంచి పోషించే ధర్మంగా ఉంటుంది. కులవృత్తులు అనాదికాలంలో ఉన్నటువంటి భూస్వామ్య సమాజంలో ఉన్న అనాగరిక సంస్కృతిని తిరిగి ముందుకు తెచ్చి మేమే నిజమైన దేశభక్తులం ఈ దేశం కేవలం హిందువులదే అంటారు.కానీ హిందువులదైతే మంచిదే కానీ, హిందుత్వవాదులది కాకూడదన్నదే మేము ప్రజల ముందు ఉంచుతున్నామని అన్నారు.హిందుత్వం అంటే సనాతన ధర్మం ప్రకారం 3 వేలకు పైగా ఉన్న కులాలను ముందుకు తీసుకురావాలి మనధర్మశాస్త్రాన్ని మన దేశరాజ్యాంగంగా ముందుకు తీసుకురావాలని తహతహలాడుతున్నారని దీన్ని ప్రజలు గ్రహించారు.కనుకనే ఈసారి ఎన్నికల పరిస్థితుల్లో బిజెపిని దూరం చేశాయని తెలిపారు గతంతో పోలిస్తే బిజెపికి ఓట్ల శాతం పూర్తిగా తగ్గింది.కానీ ప్రాంతీయ పార్టీలు కొన్ని మద్దతు ఇవ్వడంతో ఎన్డీఏ కూటమిగా ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగింది.బిజెపికి మద్దతు ఇస్తున్న స్థానిక పార్టీలు భవిష్యత్తులో స్థానం లేకుండా పోయే పరిస్థితి వస్తుందనేది గమనించడం లేదు ప్రాంతీయ అధికార పార్టీలను నాశనం చేయడమే బిజెపి లక్ష్యంగా ఎంచుకున్న విషయం.వారు గ్రహించాలని అన్నారు. రాష్ట్రంలో చూస్తే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కేస్తుందని అన్నారు. గ్యారెంటీలలో ఏ ఒక్కదాన్ని అమలు చేయడం లేదని అన్నారు.ప్రజా సమస్యలను పక్కకు నెట్టి మూసీ నది సుందరీ కరణ పేరుతో రాష్ట్రాన్ని గందరగోల పరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మూసినది సుందరీకరణ అంటే పేద ప్రజలను అక్కడి నుంచి తరిమేసి వాళ్ల ఇల్లు వాకిలి కూల్ చేయడం సుందరి కరణ కాదని అన్నారు. తీసేసి ధనవంతుల భవనాలు కట్టి అక్కడ వ్యాపారం చేసుకోవడం అని అనుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఇప్పటికే 15 వేల ఇండ్లు కూల్చేసిన ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా పేరు వచ్చిందని తెలిపారు.ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో కూడా వ్యాపార కేంద్రాల కోసం పేదల భూములను సేకరించడం అన్యాయమని అన్నారు.గతంలో ఉన్న టిడిపి టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కూడా గుర్తించి తమ పాలన వారి కంటే మెరుగుగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు.భవిష్యత్తులో ప్రజా వ్యతిరేక విధానాలకు అమలు చేస్తే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. నిరుద్యోగ సమస్యతో రాష్ట్రం ఆకలితో అల్మటిస్తోందని అన్నారు.ఉద్యోగాలకు అర్హులైన లక్షల మంది యువకులు మెకానిక్ షెడ్లలో కిరాణా కొట్టులలో,హోటల్లో, ఆటో డ్రైవర్లుగా కార్ డ్రైవర్లుగా పనిచేస్తూ పేదరికం ని చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కారణంగా అసంఘటిత కార్మికులు రోజురోజుకు పెరిగిపోతున్నారని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో వలస కార్మికులు కూడా పెరుగుతున్నారని వారికి కనీస సౌకర్యాలు కల్పించలేని దుస్థితి ఈ ప్రభుత్వ విధానాల వల్ల ఎదురవుతోందని తెలిపారు.ఈ ప్రభుత్వ విత్తనాలను రెండు కట్టాలంటే కార్మికులు, కర్షకులు,విద్యార్థి యువజనలు, మహిళలు ఐక్య ఉద్యమాలు, పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

400 చరిత్ర గల హైదరాబాద్ పాత నగరంలో మతోన్మాదుల కారణంగా నిరుద్యోగం, విద్య,వైద్యం పూర్తిగా అందకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కారణంలో సిపిఎం పార్టీ స్థానిక ప్రజల సమస్యలపై ఉద్యమిస్తూ ముందుకెళ్లడం హర్షనీయం అన్నారు. నీ మహాసభల్లో తీసుకున్న భవిష్యత్ కర్తవ్యాలను పూర్తిగా నిర్వర్తించి ముందుకెళ్లాలని కోరారు.సిపిఎం హైదరాబాద్ సౌత్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి మమ్మద్ అబ్బాస్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు, ప్రభాకర్,హైదరాబాద్ నగర మాజీ కార్యదర్శి పిఎస్ఎన్ మూర్తి, ప్రస్తుత హైదరాబాద్ నగర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ హైదరాబాద్ జిల్లా నాయకులు జి. విటల్,పి. నాగేశ్వరరావు,శశికళ లక్ష్మమ్మ, ఎల్.కొటయ్య,ఎం. మీనా శ్రావణ్ కిషన్ జంగయ్య,కృష్ణతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడుగుంట్ల ఆరవ్ జన్మదిన వేడుకలు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): గుడుగుంట్ల ఆరవ్ పుట్టినరోజు సందర్భంగా అమ్మ చేయూత పౌండేషన్ లో 100 మందికి నటుడు గుడుగుంట్ల మహేష్ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా పౌండేషన్ చైర్మన్ గణేష్ మాట్లాడుతూ, గుడుగుంట్ల ఆరవ్ కు జన్మదిన శుభకాంక్షలు తెలుపుతూ,అలాగే మహేష్ నటించినా '%శ%' రోడ్ సినిమా విజయవంతం కావాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది దూగుంట్ల శ్రీధర్ పౌండేషన్ సబ్యులు పాల్గొన్నారు.

## పభుత్వ పాఠశాలల పరిస్థితులు దారుణం

### నిమ్స్‌లో గిరిజన విద్యార్థికి కవిత పరామర్శ



హైదరాబాద్,నవంబర్ 23 ప్రజావినికిడి:
రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలల పరిస్థితిపై సమిక్షించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులు ధర్నా చేస్తున్నా ప్రభుత్వం పట్టించు కోకపోవడం దారుణమన్నారు. 11 నెలల్లోనే 42 మంది విద్యార్థులు మృతి చెందడం బాధాకరమన్నారు. శైలజ పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యార్థుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ (ఐనూబ్గీ÷జీ ఇబరలిజీస)ఆరోపించారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాగా చదువుకొని తన భవిష్యత్తు తీర్చి దిద్దుకుదామని ఎన్నో కలలు కన్న అభం శుభం తెలియని అమ్మాయి ఫుడ్ పాయిజన్‌తో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడటం విచారకరమన్నారు.

## హిందూ దేవాలయాలపై.. దాడుల వెనుక కుట్ర..

### హిందూ దేవాలయాలలో దాడులపై ఎంపీ డి కే అరుణ సీరియస్







ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్నగర్ టౌన్ జానంపేటలోని బసవేశ్వర ఆలయాన్ని సందర్శించిన ఎంపీ డి.కే అరుణ
నిన్న ఆలయంలోని దుండగుల దాడి, శివలింగం అపహరణ స్థానిక బీజేపీ నేతలతో కలిసి ఆలయాన్ని సందర్శించి పరిశీలించిన ఎంపీ.అరుణఆలయంలో దేవతామూర్తుల విగ్రహాలు ధ్వంసమైన పరిస్థితులను పరిశిలించిన డి కే అరుణ మత విధ్వేశాలు రెచ్చగొట్టేందుకే హిందూ దేవాలయాలపై దాడులుహిందువుల మనోభావాలు దెబ్బ తీస్తే ఊరుకోను మొన్న సికింద్రాబాద్,నిన్న బాలానగర్,ఇవాళ షాద్‌నగర్ లలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం హిందూదేవాలయాలపై దాడులు చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోము షాద్‌నగర్ జానంపేటలో ఆలయంలో విగ్రహాస ధ్వంసం చేసి, శివలింగం అపహరించిన వారిని గుర్తించి శిక్షించాలి రాష్ట్రంలో వరుసగా ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం హిందూ దేవాలయాలపై ఇలాంటి వికృత చేష్టలు చేయడం వెనుక కుట్రకోణం హిందూ దేవాలయాలపై దాడులు చేయడం మత విద్వేషాలయ రెచ్చగొట్టడమే కాంగ్రెస్ పాలనలో ఇవి పరిపాటిగా మారాయి మత కల్లోలాలు సృష్టిమకచేందుకే ఇలాంటి దాడులు చేస్తున్నారా..? దేవాలయాలపై దాడులపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విచారణకు ఆదేశించాలి ప్రతి గుడిముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



# థ్రిల్లింగ్ పోస్టర్ తో "చైతు 24" అనౌన్స్‌మెంట్

అక్కినేని వారి యంగ్ అండ్ ఫైనెస్ట్ హీరో అక్కినేని నాగ చైతన్య బర్త్ డే నేడు కావడంతో అక్కినేని ఫ్యాన్స్ అలాగే తన అభిమానులు తనకి బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. ఇక దీనితో పాటుగా తన సినిమాల నుంచి అప్డేట్స్ కూడా వస్తుండగా ఈ క్రమంలోనే తన నెక్స్ట్ భారీ సినిమాపై ఇపుడు అధికారిక అనౌన్సమెంట్ వచ్చేసింది.అయితే తన నెక్స్ట్ సినిమాగా తన కెరీర్ 24వ చిత్రాన్ని యంగ్ దర్శకుడు "విరూపాక్ష" ఫేమ్ కార్తీక్ దండుతో మేకర్స్ ఇపుడు అనౌన్స్ చేసేసారు. ఇక థ్రిల్లింగ్ అండ్ ఇంట్రెస్టింగ్ పోస్టర్ తో ఒక ప్రామిసింగ్ ట్రీట్ ని అయితే అందించనున్నట్టుగా ఇందులో కనిపిస్తుంది.మరి అది ఆవు కన్నులా కనిపిస్తుండగా అందులో నాగ చైతన్య ఒక జలపాతం ముందు నిలబడి కనిపిస్తున్నాడు. దీనితో ఇదేదో ఇంట్రెస్టింగ్ అడ్వెంచరస్ థ్రిల్లర్ లా ఉండేలా కనిపిస్తుంది. ఇక ఈ చిత్రానికి కూడా అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తుండగా సుకుమార్ అలాగే బివిఎస్ఎన్ ప్రసాద్ లు నిర్మాణం వహిస్తున్నారు.




# చీరకట్టులో కవ్విస్తున్న రుక్మిణి అందం

కన్నడ భామ రుక్మిణి వసంత్ 'సప్తసాగరాలు దాటి' మూవీ సిరీస్ తో మంచి గుర్తింపు అందుకుంది. అందులో సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత కన్నడ నాట రుక్మిణి స్టార్ట్ హీరోయిన్ గా మారిపోయింది. ఇక తెలుగు, తమిళ్ భాషలలో కూడా తెరంగేట్రం చేసింది. తెలుగులోకి ఇప్పటికే 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో రుక్మిణి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ పెద్దగా ఆకట్టుకోలేదుకన్నడంలో 'బగీరా' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. శివరాజ్ కుమార్ తో 'భారతి రంగల్' మూవీ రీసెంట్ గా రిలీజ్ అయ్యి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఇక తమిళంలో విజయ్ సేతుపతి కి జోడీగా 'ఏస్' అనే సినిమా చేస్తోంది. అలాగే శివ కార్తికేయన్ ఏ ఆర్ మురుగదాస్ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న చిత్రంలో కూడా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా చేస్తోంది. తెలుగులో కొన్ని సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తోంది. ఇలా మెల్లగా ఒక్కో మెట్టు ఎక్కుతూ తన టాలెంట్ తో రుక్మిణి వసంత్ అందరికి చేరువ అవుతోంది. మరీ ఎక్కువగా గ్లామర్ అవుట్ ఫిట్ లతో కనిపించకపోయిన చక్కనైన చీరకట్టులో కూడా రుక్మిణి వసంత్ సమ్మోహనం చేస్తోంది. అందుకే ఆమెకి కుర్రాళ్ళు ఫ్యాన్స్ గా మారిపోతున్నారు. ఈ బ్యూటీని తెలుగులో మంచి సక్సెస్ ఫుల్ మూవీలో చూడాలని ఆమె ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే రుక్మిణి వసంత్ ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన అప్డేట్స్ ని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె చేసిన బగీరా మూవీ ఓటీటీలోకి వచ్చింది. ఇందులో ఆమె లుక్స్ కి సంబందించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో చాలా చక్కగా రుక్మిణి ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. మెస్మరైజ్ చేసే అందంతో, మాయ చేసే నవ్వుతో ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. పాన్ ఇండియా రేంజ్ లో ఒక్క సక్సెస్ పడితే ఆమె రేంజ్ అమాంతం పెరిగిపోతుందని ఫ్యాన్స్ ఎక్స్పెక్ట్ చేస్తున్నారు



# గర్ల్ ఇన్ గోల్డెన్ గౌన్.. రాధిక సో గ్లామరస్!



నేహా శెట్టి.. ఈ పేరు వింటేనే అందరికీ రాధిక రోల్ గుర్తుకు వచ్చేస్తుంది. బ్లాక్ చీరలో ఆమె వయ్యారంగా నిలుచున్న సీన్ మైండ్ లోకి వచ్చేస్తుంది. టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కి ప్రేక్షకుల ముందుకు వచ్చిన డీజే టిల్లు మూవీతో అంతలా మెప్పించింది నేహా. రాధికగా అందరి మనసుల్లో నిలిచిపోయారు. తెలుగు సినీ ఇండస్ట్రీలో ఓ రేంజ్ లో క్రేజ్ సంపాదించుకున్నారు.కన్నడ బ్యూటీ అయిన నేహా శెట్టి.. ముంగారు మేల్ మూవీతో సినీ ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చింది. శాండల్ వుడ్ లో ఆ సినిమా మిక్స్ డ్ టాక్ అందుకుంది. కానీ మూవీలో నేహ తన అందచందాలతో మెప్పించి.. ఆ తర్వాత పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో ఆకాశ్ పూరి హీరోగా నటించిన మెహబూబా మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అక్కినేని అఖిల్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ మూవీలో ఓ చిన్న పాత్రలో కనిపించింది. ఆ తర్వాత డీజే టిల్లు మూవీతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చారు. తెలుగులో వరుసగా ఆఫర్లు అందుకున్నారు. గతేడాది బెదురులంక 2012, రూల్స్ రంజన్ చిత్రాల్లో యాక్ట్ చేసి, డీజే టిల్లు సీక్వెల్ గా తెరకెక్కిన టిల్లు స్క్వేర్ మూవీలో నేహా శెట్టి గెస్ట్ రోల్ లో కనిపించి మెప్పించింది. టిల్లు క్యూబ్ లో కూడా నటించనున్నట్లు తెలుస్తోంది. రీసెంట్ గా విశ్వక్ సేన్ హీరోగా నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో కూడా కనిపించింది. తన యాక్షన్ తో అందరినీ ఆకట్టుకున్నారు. రాధికగా చెరగని ముద్ర వేసుకున్న ఆమె పలు సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూ కెరీర్ లో దూసుకెళ్తున్నారు. తక్కువ టైమ్ లోనే మంచి ఫేమ్ సొంతం చేసుకున్నారు. అదే సమయంలో సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో సందడి చేస్తుంటారు. కొత్త కొత్త పిక్స్ తో అట్రాక్ట్ చేస్తుంటారు. రోజురోజుకు ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు నేహా శెట్టి. తన గ్లామర్ తో మాయ చేస్తున్నారు. తాజాగా కొత్త పిక్స్ ను షేర్ చేస్తూ.. గోల్డ్ కలర్ డ్రెస్ లో గ్లామర్ షో చేశారు. తన స్కిన్ అండ్ లెగ్స్ షోతో ఫిదా చేసింది. తన లుక్స్ తో మైమరిపించి అందరినీ ఆకట్టుకుంటున్నారు. నెట్టింట ఫుల్ వైరల్ అవుతున్న నేహా నయా ఫోటోస్ కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. పిక్స్ అదిరిపోయాయని చెబుతున్నారు. సెగలు రేపుతున్నాయని.. గర్ల్ ఇన్ గోల్డెన్ గౌన్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# ఓటీటీ తెరపైకి హిట్ మూవీ... 'క'

కిరణ్ అబ్బవరం హీరోగా రూపొందిన 'క' సినిమా, అక్టోబర్ 31వ తేదీన థియేటర్లకు వచ్చింది. విడుదలకు ముందు మంచి బజ్ తెచ్చుకున్న ఈ సినిమా, థియేటర్ల నుంచి అనూహ్యమైన రెస్పాన్స్ తెచ్చుకుంది. విడుదలైన ప్రతి ప్రాంతంలోను భారీ వసూళ్లను నమోదు చేసింది. కిరణ్ అబ్బవరం ఇంతవరకూ చేసిన సినిమాలలో అత్యధిక వసూళ్లను సాధించినదిగా నిలిచింది. అలాంటి ఈ సినిమా ఓటీటీ హక్కులను 'ఈటీవీ విన్' వారు దక్కించుకున్నారు. ఈ నెల 28వ తేదీ నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నట్టుగా అధికారికంగా ప్రకటించారు. కిరణ్ అబ్బవరం జోడిగా నయన్ సారిక నటించిన ఈ సినిమాకి, సందీప్ - సుజిత్ దర్శకత్వం వహించారు. సామ్ సీఎస్ నేపథ్య సంగీతం ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. కథ విషయానికి వస్తే... వాసుదేవ్ ఒక అనాథ. ఒక రోజున అనాథ శరణాలయం నుంచి అతను పారిపోతాడు. ఇతరులు రాసిన ఉత్తరాలు చదవడం అతనికి ఇష్టం. కృష్ణగిరిలో అతను పోస్టుమేన్ గా జాబ్ సంపాదిస్తాడు. అక్కడే సత్యభామతో ప్రేమలో పడతాడు. ఆ ఊళ్లో ఒక్కో అమ్మాయి అదృశ్యమవుతూ ఉంటుంది. అందుకు కారణం ఏమిటి? అది తెలుసుకున్న వాసుదేవ్ ఏం చేస్తాడు? అనేది కథ. సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్లో నడిచే ఈ సినిమాకి, ఓటీటీ వైపు నుంచి కూడా మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశం ఉంది.




# అనుదీప్ కోసం 'ఫంకీ'గా మారుతున్న విశ్వక్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ 'మెకానిక్ రాకీ' నేడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అయ్యింది. ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి డీసెంట్ టాక్ లభిస్తుండటంతో ఈ మూవీ వీకెండ్‌పై కన్నేసింది. ఇక ఈ సినిమాలో విశ్వక్ సేన్ పర్ఫార్మెన్స్‌కి మంచి మార్కులు పడ్డాయి. అయితే, ఈ సినిమా రిలీజ్ వేళ, ఇప్పుడు విశ్వక్ నెక్స్ట్ మూవీకి సంబంధించి ఓ వార్త సినీ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది.విశ్వక్ సేన్ ఇప్పటికే 'లైలా' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాలో అమ్మాయి గెటప్‌లో విశ్వక్ సందడి చేయబోతున్నాడు. ఇక ఈ సినిమా తరువాత మరో రెండు ప్రాజెక్టులకు ఆయన ఓకే చెప్పాడట. ఇందులో 'జాతిరత్నాలు' ఫేమ్ దర్శకుడు అనుదీప్‌తో ఓ సినిమా కూడా ఉందట. పూర్తి ఎంటర్‌టైనింగ్ కథతో తెరకెక్కనున్న ఈ సినిమాలో విశ్వక్ సేన్ పాత్ర అల్టిమేట్‌గా నవ్విస్తుందని.. ప్రేక్షకులకు ఈ సినిమా బాగా నచ్చుతుందని ఇన్‌సైడ్ టాక్.ఇక ఈ సినిమాకు 'ఫంకీ' అనే టైటిల్‌ని కూడా లాక్ చేశారని.. త్వరలోనే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించనున్నారని తెలుస్తోంది. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ ప్రొడ్యూస్ చేయబోతుందని తెలుస్తోంది. మరి ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందనేది చూడాలి.





# హృతిక్-తారక్ మధ్యలో కపూర్ బ్యూటీ!



హృతిక్ రోషన్-ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో ఆయాన్ ముఖర్జీ దర్శక్వంలో వార్-2 భారీ అంచనాల మధ్య తెరకెక్కు తోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా కియారా అద్వాణీ నటిస్తోంది. అయితే అమ్మడు ఎవరికి ఫెయిర్ గా నటిస్తుంది? అన్నది సస్పెన్స్. తారక్ తో రొమాన్స్ చేస్తుందా? హృతిక్ సరసన అలరిస్తుందా? అన్నది అందరి లోనూ సస్పెన్స్ గా మారింది. కానీ అమ్మడు పాత్ర మాత్రం హీరోలకు ధీటుగానే సాగుతుందన్నది వాస్తవం. స్పై యాక్షన్ థ్రిల్లర్ కియారా సైతం తుపాకులు పట్టి టపీ టపీ మనీ కాల్చేయడం ఖాయం. తాజాగా ఈ ప్రాజెక్ట్ లో కపూర్ బ్యూటీ కూడా చేరుతుంది. హాట్ బ్యూటీ శ్రద్ధా కపూర్ తో ఓ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ విషయం కపూర్ బ్యూటీ వద్దకు వెళ్లడం..ఆమె సైన్ చేయడం కూడా జరిగిపోయిందని సమాచారం. సినిమాలో ఇదొక ఐటం పాటలో తీర్చి దిద్దుతున్నారు. అయితే ఈ పాటలో కేవలం కపూర్ బ్యూటీ సింగిల్ గానే ఆడిపాడదు. ఆమెకు తోడుగా హృతిక్- ఎన్టీఆర్ కూడా అటు ఇటు స్టెప్ అందుకుంటున్నారు. ఇద్దరి నడుమ శ్రద్ధా కపూర్ డాన్స్ చేయాల్సి ఉంది. ఇది అమ్మడి కి పెద్ద సవాలే. హృతిక్- తారక్ ఎలాంటి డాన్సర్లు అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరి మధ్య డాన్స్ విషయంలో తగ్గాప్ వార్ నడుస్తుందని ఇప్పటికే ప్ర చారంలో ఉంది. ఆయాన్ ముఖర్జీ వాళ్లిద్దరిపై ఓ స్పెషల్ సాంగ్ డిజైన్ చేసారు. అది కాకుండా తాజాగా ఐటం పాటలో కూడా వాళ్లిద్దర్నీ దించుతున్నారుకాబట్టి శ్రద్ధా కపూర్ కూడా వాళ్లకు ధీటుగా డాన్స్ చేయక తప్పదు. ఇది కపూర్ బ్యూటీకి అతి పెద్ద సవాల్. ఎంతో ప్రాక్టీస్ చేస్తే తప్ప వాళ్ల డాన్సు ని మ్యాచ్ చేయడం అన్నది చిన్న విషయం కాదు. మరి అందుకు అమ్మడు ఎలాంటి ప్రాక్టీస్ తీసుకుంటుందో చూడాలి. ఐటం పాటలకు సౌత్ లో ఉన్న క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అందులోనూ తెలుగు, తమిళ్ లోనే ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. అందుకోసమే ప్రత్యేకంగా ఆయాన్ ముఖర్జీ పాటని భాగం చేస్తున్నట్లుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613